

# సంకెళ్ళు వికల్పాలు

భీశెట్టి లక్ష్మణరావ్

అందరిలాగే నాకూ, రమణకూ 'పెళ్ళ'యింది.

పవిత్రమైన యీ రెండక్షరాల శబ్దానికీ ముడవడిన జంట, నిత్యకళ్యాణం పచ్చ తోరణంగా జీవితాన్ని పూలపాన్పు చేసుకుంటారని, ఊహ తెలిసిన నాటినుంచీ—నేను రూపకల్పన చేసుకుంటున్న ఒక సుమధుర స్వప్నమే—యీ 'పెళ్ళి'.

అలసి ఆఫీసునుంచి వచ్చే నేను, పొగలు గక్కే వేడి వేడి కాఫీని సేవిస్తూ, రేడియో పెట్టుకొని శ్రీమతితో సరాగాలు ఆడుకోవాలనీ, సాయం సమయంలో కృష్ణా బారేజీ మీద వాహ్యాళి చేస్తూ కృష్ణ వంపుల్ని చూస్తూ ఆనంద తరంగాల్లో తేలిపోవాలనీ, శ్రీమతి వళ్ళో పడుకొని చక్రాల్లాంటి, అందమైన ఆమె కళ్ళల్లోకి చూస్తూ జీవితమంతా హాయిగా గడిపెయ్యాలని—ఏవేవో వూహలతో—పిచ్చిగా—ఎదటి [illegible]

కాని......!

పెళ్ళిరోజే నా కలలు కరిగిపోయాయి. ఊహలూ, ఆశలూ అన్నీ తారుమారైపోయాయి.

అనుకున్న కట్నం, పూర్తిగా మామగారు సర్దుబాటు చేయ్యలేకపోయారు. పెళ్ళిలో చదివిస్తానన్న రేడియో, ఫాన్, సైకిల్—వాయిదా పడింది.

నాన్నగారికి మండిపోయింది. అందులోనూ ఆయన రిటైర్డ్ ఆఫీసరేమో—పెళ్ళికి ముందు అనుకున్న మాటలకూ, పెళ్ళిలో జరిగిన తంతుకీ, పొంతన కుదరకపోవడంతో... ఒక్కసారి అవమానంతోనూ, కోపంతోనూ విజృంభించిపోయారు.

'కోపగించుకోకండి బావగారూ! మీ మాటంతోనే పెళ్ళి జరిగి తీరాలని మీరు పట్టుబట్టడంవలన, 'సరే' ననక తప్పింది కాదు. అదీగాక, భగవంతుడెందుకో మమ్మల్ని చిన్నచూపు చూశాడు. అంతెందుకు? ఒక వారం—లేదా—పదిరోజులు గడువివ్వండి. చాలు, మిగతా కట్నంతోపాటు అల్లుడిగారి లాంఛనాలన్నీ సక్రమంగా జరిగే ఏర్పాట్లు చేస్తాము...' అంటూ మామగారు కన్నీళ్ళతో—కరుణాత్మకంగా ప్రాధేయపడుతుంటే, మాట తప్పితే ఒప్పని చండశాసనుడైన నాన్నగారు, ఏమాత్రం చలించలేదు.

'చాల్చాల్లేవయ్యా! చేసింది చాలక యింకా నమ్మమంటున్నావా? తాంబూలిచ్చుకునేటప్పుడు పెద్దలముందు ఏలా మాటలు జరిగాయో, వచ్చినట్టు అలా అమలు జరిగి తీరాల్సిందే...! ఏదో ఆడపిల్లల తండ్రివిగదా అని కనికరించి, కట్నానికి కూడా అధికంగా పోకుండా నీ మాట ప్రకారం నడుచుకున్నందుకు సరైన శాస్తి చేశావు. అంత తూగలేనివాడివి ముందే చెప్పుకోవాలి. కానీ పదిమందిలోనూ మమ్మల్నింత అవమాన పరుస్తావా...? ఇలాంటి బెదిరింపులకు నేనేమీ లొంగేవాణ్ని కాదు. మర్యాదగా, మిగతా కట్నంతోపాటు, అబ్బాయికి పెడ్తామన్న— రేడియో, ఫాన్, సైకిల్ తీసుకొచ్చినప్పుడే అమ్మాయిని కాపురానికి పంపించండి. లేదా మీ యిష్టం. నాదగ్గర మాటంటే మాటే....' అంటూ నిష్కర్షగా చెప్పేశాడు.

[illegible]—[illegible] [illegible] ఎంత చెప్పినా నాన్నగారు వినేమిటా ఒప్పుకో లేదు.

అసలు ఆయనగారి మనస్తత్వమే అంత! పంతం వస్తే మటుకు అంతు తేల్చిందాకా వదిలడు!

కొన్ని క్షణాలవరకు, అతిశోభాయమానంగా వెలిగిపోతోన్న నా ఎదలోని భావాల గూడు—నా నూరేళ్లపంట — అనుకోని విధంగా జరిగిన ఆ హఠాత్పరిణామానికి, తూట్లుపొడిచినట్లు ఒక్కసారి కుప్పకూలి పోయింది.

హతాశుణ్ణై, అశక్తతతో చూస్తూ వుండిపోయాను.

కలలు చెదిరిపోయి, కలతబారిన మనస్సుతో శోకదేవతామూర్తిలా తల్లిదండ్రుల వెంట తరలిపోతున్న నా భార్య రమణను చూస్తుంటే హృదయం భారమై వెయ్యి చెక్కలైనట్లయింది. మూగబాధతో మనసు కొట్టుమిట్టాడిపోయింది. నాన్నగారి పట్టుదలకెందుకో—కట్టలు త్రెంచుకొచ్చింది కోపం! ఒక్కక్షణం తటపటాయించి, గబగబా ఆయన గదిలో కెళ్లాను.

'వారం రోజులు గడువిప్పిస్తే, అన్నీ సర్దుబాటు చేస్తామంటున్నారుగా! అంతలోనే ఎందుకు నాన్నా మీకింత పట్టుదల? కష్టం కూడా కరుణలేని హృదయమా మీది...' అంటూ—నాలుగు దులిపెయ్యాలనుకున్నాను. కాని, ఎదురుగా ఉగ్రనరసింహావతార రూపంలో కూర్చొనివున్న నాన్నగార్ని చూడ్డంతో—ముప్పేమటలు నోటి అడగట్టలసిం దెప్పుడో మర్చిపోయాను.

'ఆరేయ్! వరదా! చూశావా మన ప్రతాపం! ఏ టంటే మాటే! అదీ పట్టుదలంటే?' అన్నట్టు మీసాలు మెలేస్తూ, నాన్నగారు గుర్రుగా నావైపు ఓ చిన్నపోజు పారేశారు.

నాకు కోపంతో అరికాలిమంట నెత్తి కెక్కింది. నా బాధ, నా భావాలు ఆయనకు అర్థమై చస్తేగదా...! ఎలా వివరించను? ఎలా నచ్చజెప్పను. ఆయనను చూస్తేనే వణకు నాకు. అయినా మొండిధైర్యంచేసి, మెల్లిగా రెండడుగులు ముందుకు వేశాను.

'...అందుక్కాదు నాన్నా! వారం, పది రోజులు గడువిప్పిస్తే అన్నీ సర్దుబాటు చేస్తామంటున్నారు గదా......'

# సంకల్ప వికల్పాలు

'అందుకని నువ్వు వాళ్ల తరఫున సంజాయిషీ చెప్పడానికి వచ్చావన్నమాట! అదంతా నాకు తెలుసు. నువ్వు నోరు మూసుకొని పడుండు!' అంటూ 'పెళ్లమంటే అప్పుడే కొమ్ములొచ్చినట్టున్నాయే! తిరిగి చెప్పడం కూడానా! అందులోనూ, నమ్మించి మోసం చేసినవార్ని వెనకేసుకొస్తావ్రా...'

'మోసమా......!' షాక్ తిన్నట్టు అడిగాను.

'కాక, అందలమెక్కించారనా యిలా పేచీ పెట్టడం? నువ్వు నిర్ణయించినా? నేను నిర్ణయించిందా? పదిమంది పెద్దలూ ఏకమై మరీ స్థిరపర్చారు. ఆవిధంగా పెళ్లిలో జరగాలా ఏద్దా అందులోనూ—కట్నం విషయంలో ఎంతో దాతృత్వం చూపించాను. నువ్వెప్పట్నుంచో కోరుకుంటున్న ఆ రేడియో, ఫాన్, సైకిల్ అన్నా కొనిచ్చి, నీ ముచ్చట తీరిస్తే ఎంత గౌరవంగా వుణ్ణు. అవి పెట్టి మిగతా కట్నం లేదంటే మాత్రం బలవంతం చేస్తామా చెప్పు! అదీ యిదీ గాకుండా మొత్తానికే ఎగనామం పెట్టజూస్తుంటే—యిక దీన్ని మోసంగాక మరేమంటాము...?'

ఏం చెప్పను? నాన్నగారి తప్పు యిసుమంతైనా అగుపించలేదు. ఒప్పుకున్న తర్వాత ఎందుకు ఎగవెయ్య ప్రయత్నించాలి? ఒకవేళ అంత తాహతులేకుంటే ఆ విషయం ముందుగానే చెప్పొచ్చుగదా!

మోసం చేశారు!

నిజమే!

మనసులో ఏదో శంక మెలికెత్తింది. బరువెక్కిన మనస్సుతో—బాధగా గదిలో కొచ్చేశాను. అమ్మ కేకలు విన్పిస్తున్నాయ్:

'గోవులాంటి నా కొడుకుని మోసం చేశారు. శుభమా అంటూ లేక లేక కలిగిన ఒక్కగా నొక్క కొడుక్కి సంబంధంచూస్తే ముదమ్ముష్టి మూడువేల రూపాయల కట్నానికే—పదిమందిలో మా పరువు మంటగలిపారు. అసలు మొదట్నుంచీ వద్దు మొర్రో అంటే ఆయనగారు నామాట వింటేగా....' రాగాలు తీస్తూ ఆపసోపాలు పడిపోతోంది అమ్మ.

విరిగిన మనస్సుతో వినలేక అలాగే బెడ్‌మీద కొరిగిపోయాను.

పదిరోజులు గడిచాయి:

అత్త, మామల దగ్గర్నుంచి, రమణ దగ్గర్నుంచి, కబురుగానీ, ఉత్తరంగానీ రాలేదు. దాంతో నాన్నగారి పట్టుదలతో కోపం మరింత పిచ్చి మీరిపోయింది.

'చూశావా వరదా! నేననుకున్నంతా అయింది. నువ్వేమో వాళ్ల మొసలి కన్నీళ్లకు లొంగిపోయి—అన్న ప్రకారం అన్నీ సర్దుబాటు చేస్తారన్నావ్? చూశావుగా ఏమైందో! అసలుత్తరం ముక్కన్నా రాశారేమో చూడు...!'

నిజమే! నాన్నగారు దూరదృష్టితో ఆలోచించే ఆవేళ అంత నిష్కర్షగా మాట్లాడారు.

అయితే తన జీవితం!

ఆలోచనలు ఓ రూపం దాల్చకముందే నాన్నగారన్నారు: 'వాళ్లి నాటకం ఎంతకాలం ఆడుతారో మనమూ చూద్దాం! వచ్చిందాకా, దాన్నక్కడే...పుట్టింట్లోనే—పడుండ నియ్యి. అంతకీ మొండికేస్తే వుండనే వున్నాయి—విడాకులు!'

నాన్నగారు కోపంతో చిందులు త్రొక్కుతూ అరుస్తుంటే—హృదయం విషాద సమ్మెటలతో గుద్దుతున్నట్టు కంపించుకు పోయాను.

ఎదురైన సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో అర్థంకాక, ఏమి చేయడానికీ పాలుపోక—దుఃఖాన్ని దిగమింగుతూ అంతర్గతంగా కుమిలిపోవడం తప్ప—మరో గత్యంతరం లేకపోయింది.

'కోడల్ని ఎప్పుడు తీసుకువస్తావు మంగమ్మత్తా' అంటూ ఎవరన్నా అడిగితే చాలు—భారతం విప్పేతది అమ్మ గంపెడు శాపనార్థాలతో.

వీరి పట్టుదలలూ, పంతాలు మధ్య నలిగిపోతూనే—సైకి పానుభవాలతో మాట్లాడుతూ, పక్కపక్కలంట పరిహాసించే స్నేహితుల అపహాస్యాలకు తట్టుకోలేక—చివరికి చేసేది కూడా లేక—నాలో నేనే కుంగిపోతుండే వాణ్ణి!

'ఏమోయ్! వరదరాజా! పెళ్లికి ముందు, మీ అత్తవారేమో, రేడియో, ఫాన్, సైకిల్ కొని పెడతామన్నారుగా! ఇచ్చేసినట్టేనా...లేక...యింకా ఆర్డర్లోనే వున్నాయా...?' అని ఒకరంటే—

'అబ్బే! అవన్నీ మనకెందుకు చెప్తార్రా!

వాడికి పట్టిన దశకు మనమెక్కడ ఏడిపి చస్తామోనని లోపాయికారిగా 'మని' 'కొట్టేసుంటాడు. ఏమోయ్ రాజా! అంతేగదూ!' అని మరొకరూ—

'హనీమూన్ అజంతా గుహల్లోనా లేక అత్తవారి కొత్త బంగాళాలోనా...?' అని యింకొకరూ—

—ఇలా ఎవరు బిడితేవారు ఎకసెక్కాలతో హేళనగా దెప్పిపొడుపు మాట్లాడుతుంటుంటే—మానసికంగా ఎంత అశాంతి పాలయ్యేవాడినో ఎవరికీ అర్థం కాదు!

రాను రాను యీ దెప్పి పొడుపుమాటల ప్రభావం నా మనసుమీద బాగా పనిచేసిందో ఏమో—క్రమేపీ రమణంటే అదో రకమైన ఏహ్య భావం—అత్త మామలంటే కోపం, జుగుప్స ఏర్పడిపోయింది.

నాన్నగారన్నట్టు 'చచ్చిందాకా'—రమణను అక్కడే—పుట్టింటోనే వదిలి వెయ్యాలన్న నిర్ణయాని కొచ్చేను.

మూడు నెలలు గడిచాయి!

ఉన్నట్టుండి అత్త, మామల దగ్గర్నుంచి ఉత్తరాల పరంపర ప్రారంభమైంది. ఆలశ్యానికి క్షమించమని కోరుతూ డబ్బు కోసం విశ్వప్రయత్నం చేస్తున్నామని ఒక సారి; అల్లుణ్ణి పంపించమని మరొకసారి, మిగతా కట్నం సొమ్ము యిప్పటిచ్చి, రేడియో, ఫాన్, సైకిల్ నెమ్మదిమీద కొనిస్తామని మరొకసారీ—యిలా ఉత్తరాలమీద ఉత్తరాలు వస్తుండేవి.

నాన్నగారు దేనికీ జవాబిచ్చేవారు కాదు. పట్టీపట్టనట్టు నేనూ ఊరుకునే వాణ్ణి.

'చూశావా వరదా! మనం పంతగించి, దేనికీ జవాబివ్వకపోబట్టే కాళ్లబేరానికి దిగారు—మీ మావగారు. ఇప్పుడు కనికరించి లోబడితే మళ్లీ ఎగనామం వెయ్యొచ్చు. మరికొంత బెట్టు చూపిస్తే చచ్చినట్టు తనే వస్తాడు—ఏమంటావ్?'

నాన్నగారి మేధాశక్తికి మనసులోనే జోహార్లర్పించేను. లేకపోతే యింత వాటకమా!

'అవును. ఈ కల్లబొల్లి ఉత్తరాలకే మాత్రం లొంగకూడదు. మనపాలిట శనిలా దాపురించారు — దరిద్రులు. కాకపోతే ఏమిటి? పదవ క్లాసులో పదకొండు సార్లు పప్పులకొట్టేసిన ఆ ఎదురింటి మూర్తి తెచ్చుకున్నాడు—పదివేల రూపాయలకట్నం! నియ్యో హీనమైన వాకొడుకుని అచ్చటా ముచ్చటా తీర్చని నరక కూపంలోకి చేజేతులా తోసేశాము. కోడలు అందగత్తె—గుణవంతురాలో అని మీనాన్నగారు మురిసిపోయారుగానీ...అచ్చటల్లో... ముచ్చటల్లో విషయం ఆలోచించిన పాపాన పోయారా...!' అంటూ అమ్మకసితోనూ, కోపంతోనూ, హైరానా పడిపోతుంటే అనుకోని కోపం అత్తమామలమీద అమాంతంగా వచ్చేసేదినాకు!

అయినా అశక్తుణ్ణి! ఏం చేయను?

అయిదునెలల తర్వాత—

ఒకనాడు—

ఆఫీసు నుండొచ్చేసరికి, లోపలిగదిలోంచి మావగారి మాటలు—విని వస్తున్నాన్! ఆశ్చర్యంతో గుమ్మం దగ్గరే నిలబడిపోయాను.

'బావగారూ! కాదనకండి! పెళ్లయినా—ఆర్నెల్లనుంచి పెద్దమ్మాయిని యింట్లో అట్టే పెట్టుకున్నందుకు — ఏం నేరం చేశామనో - మిగతా ఆడపిల్లలకు వచ్చే సంబంధాలన్నీ తిరిగిపోతోన్నాయ్! ఆడపిల్లలు గలవాణ్ణి! కాస్త కనికరించి దయుంచండి! పండక్కి అల్లుణ్ణి పంపిస్తే...'

'ఏం చేయమంటారన్నయ్య గారూ! మాకుమాత్రం లేదూ—కోడలిమీద ఆశ. మీ బావగారు నేనూ, రోజూ శతవిధాలా అబ్బాయికి నచ్చజెప్తూనే వున్నాం. గానీ అబ్బాయి వింటేగా! ఆ పెట్టె లాంఛనాలు సరిగ్గా జరగలేదని—స్నేహితులదగ్గర అవమానంతో తలెత్తుకోలేకపోతున్నాడు—అవి పెట్టేందాకా అమ్మాయిని తీసుకరావద్దని మొండికేసి కూచున్నాడు. అందులోనూ మీరు చేసింది ఏమాత్రం మంచి పనా అన్నయ్యగారూ...' సుతిమెత్తనిమాటలతో అమ్మ మాటిగా అంటున్నంటే—

'తప్పేనమ్మా! నేను చేసిందంతా తప్పే! అందుకెంతో క్షమాపణ చెప్పకుంటున్నాను'— అంటూ మావగారు ప్రాధేయపడుతున్నారు.

కథల్లుతున్నాడు.

ఎందుకో ఇదంతా నటనలా అనుపించింది.

చటన గదిలో కొచ్చేశాను.


రాత్రి భోజనాలదగ్గర నాన్నగారన్నారు 'మరి మీ మావగారేమో పండక్కి పిలవడానికొచ్చారు. నీ అభిప్రాయమేమిటో మీ మావగారిముందు చెప్పరాదూ...!'


'అవున్నాయనా...!'

అభిప్రాయం! ఏమిటి నా అభిప్రాయం? తెలిసే అడుగుతున్నాడా! ఒక్కసారి మావగారి కళ్లల్లోకి ఏగాదిగా చూశాను. అంతా నాటకం! జవాబివ్వకుండా మౌనంగా తింటూ వుండిపోయాను.

'మళ్లడిగాడా! మాన్యాలడిగాడా! ఆ పెద్దాన్న వస్తువులు పెట్టేస్తే అసలు యీ తంటాయే వుండదు! ఇప్పటికే అవమానంతో చచ్చినకాడ చస్తున్నాడు. మళ్లీ అడుగుతారేమంటి!...'

అమ్మది తెలివైన బుర్ర!






ఎ. ఎమ్. ఐ. ఇ.
మరియు
ఆటోమొబైలు కోర్సులు
హెచ్. ఐ. ఇ. టి. కాలేజీ
పునః ప్రారంభము 12-6-67
100% రిజల్ట్సుకు ఈ కాలేజీలో చేరండి.
ప్రాస్పెక్టసుకు రు. 1/– M O. పంపుడు.
ప్రొఫెసరు, ఐ. ఎ. టి. స్వామి.
ప్రిన్సిపాలు, హెచ్. ఐ. ఇ. టి,
హుసేనుసాగరుదగ్గర, హైదరాబాదు-20.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5–50.
(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్‌రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/-. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS.
WAT-7) .Beat No. 13, Aligarh

రెండు రత్నాలు
Licenced under M. & T. P.
Act — Rule (83)
వీర్యస్తంభనము–Tonic Pills&Oil
కడుపులోకి పైకి మర్దనకు (1) కోర్సు 20 రోజులకు రూ.32లు–స్పెషల్‌రకం రూ.47 పైకం M.O. పంపాలి—వి. పి. లేదు.
డా. రత్నం సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్, New
అజంపూరా మార్కెట్ వద్ద,
హైదరాబాద్— 36 ఆం. ప్ర.

# సంకల్ప వికల్పాలు

'బాబూ! వరదరాజూ! నావల్ల పొరపాటే అయింది. అందుకే నాయనా అలస్యమైంది. తలతాకట్టు పెట్టయినా నీ ముచ్చట తీరుస్తాను బాబూ! మీ దంపతులు సుఖంగా కాలం గడపడమే నా క్కావలసింది.అందుకే నాయనా! పండక్కి తీసుకవెళ్లి—ఆ ముచ్చట్లన్నీ జరిపించి—మీ యిద్దర్నీ కలిపి పంపిద్దామనుకుంటున్నాను. ఇప్పుడొచ్చిందందుకే నాయనా...!'

'ఊహూ!'...మాటాడకుండా విరక్తంగా వూరకుండి పోయాను.

'మీరింతగా చెప్పాలా బావగారూ! అంత ప్రాధేయపడ్డ తర్వాత వాడు మాత్రం ఏలా రాకుండా వుంటాడు చెప్పండి...'

'నాన్నా...!'

'పరవాలేదు వరదా! నీ ముచ్చట్లన్నీ తీరుస్తానంటున్నాడుగా!' అని, 'ఆఁ! చూడండి బావగారూ! మాటంటే వాడగ్గర మాటే! ఈసారి మళ్లీమాట తప్పారంటే—మాత్రం మర్యాద దక్కదు...''

'జరిగిందానికి యిప్పటికే కుమిలిపోతున్నాను బావగారూ! ఇంకా మిమ్మల్ని బాధపెడ్తావా...!'

'సరే! ముందు మీరెళ్లి ఆ ఏర్పాట్లన్నీ చూడండి! పండగయింకా వారం రోజులుందిగా! లీవుపెట్టి తప్పకుండా వస్తాడు!'

నాన్నగారి నిర్ణయం ఆశ్చర్యమేసింది నాకు. ఏదో ప్లాన్ వేసే అనుంటాడు! చూదాం!

మర్నాడుదయం మావగారెళ్లిపోయారు.

అప్పుడు విడమర్చారు నాన్నగారి ప్లాన్! 'చూశావుగా! అనుకున్నట్టే మీ మావగారు కాళ్ల బేరానికొచ్చారు. గనుక మనం కాస్త పట్టు విడుపులు చూపించడం మంచిది.' అంటూ అని—'మరీ లోబడి పొమ్మనిగాదు నేను చెప్పేది' అన్నారు.

'అంటే!' అర్థంకాక అడిగేను.

'ఆఁ! ఏమీ లేదు. మనకా మిగతా కట్నం సొమ్ము! ఆ వస్తువులు సక్రమంగా సంక్రమించాలంటే ఖచ్చితంగా నువ్వు పండక్కి వెళ్లితీరాలి...'

'ఆ!'

'అవును సాంప్రదాయం ప్రకారం సంక్రాంతి రెండుమూడురోజుల ముందుగా అల్లుణ్ణి అత్తవారు తీసుకవెళ్లడం సహజం! అయితే నువ్వుమాత్రం — వాళ్లని కొంచెం ఏడిపించడం కోసం—సంక్రాంతిరోజునే బయలుదేరాలి. వెళ్లి, ఎవరితోనూ సరిగ్గా మాట్లాడకూడదు. ఆఖరికి నీ భార్యతోకూడా! పెట్టే ప్రతిదాంట్లోనూ వంకలు ఎంచాలి. వీలున్నంతమౌనం — ముభావం పాటించాలి. నీవెంట ఒకటికి పదిమార్లు తిరిగేలా తిప్పించుకోవాలి. ఇవన్నీ పాటించివ్వాడే—అల్లుడిగారి అలకతీరలేదని గ్రహించి పనులు తొందరగా చేస్తారు. అన్నీ సమకూర్చినా యింకా పెట్టవలసిందేదో మిగిలిపోయినట్టుగానే ప్రవర్తించాలి...'

—నాన్నగారు పూర్తిచేయకముందే అమ్మ అందుకుంది: 'అవును బాబూ! తీరా అక్కడికెళ్లాక యింకా ఎంతనాటక మాడుతారో ఏమో! నువ్వు బెట్టుసరి చూపించకపోతే మనకు మిగిలేది — అవమానమూ, తొంటిచెయ్యిమాత్రమే! మీ నాన్నగారింత పట్టుదల చూపించబట్టికేగదా — మీ మావగారొచ్చేరు.' అంటూ, 'నీ పెళ్లికోసం మీ నాన్నగారూ, నేనూ ఎన్నో కలలు కన్నాం. కానీ! వాళ్లు మన ఆశలన్నీ అడియాసలు చేశారు బాబూ! అందుకే...'

అమ్మగొంతు ఆర్ద్రమైంది. కనుకొనల నుంచి అశ్రువులు రాలిపోతున్నాయ్!

'చేస్తారు మోసం! చూదాం!' అప్రయత్నంగా నానోటంట కసిగా వెలువడ్డాయా మాటలు! పిడికిలి బిగుసుకపోయింది.

'అవును వరదా! మోసాన్ని మోసంతోనే జయించాలంటారు. మనమేమన్నా అన్యాయంగా వాళ్లను పీడిస్తున్నామా చెప్పు!— పదిమందిలో అనుకున్నమాటలేగా! ఆవేళ ఖండితంగా అడిగాను — అన్నివిషయాలు. ఎంచక్కా ఒప్పేసుకున్నారనుకున్నావ్? మీ అమ్మ అసలు యీ సంబంధం ఒద్దంటున్నా—నేనే...'

—నాన్నగారి వ్యథాపూరితమైన పలుకులు వింటూంటే శరీరం ఒక్కసారి కుతకుతలాడిపోయింది.

'పోనీ, జరిగిందేదో జరిగిపోయింది. ఈ కట్నాలూ—లాంఛనాలూ ఎందుకు, కోడల్ని తెచ్చుకుంటే చాలా అనుకుంటె — యీ లోకులు మనల్ని బ్రతకనిస్తారా బాబూ! ఈగల్లా మూగుతారు. గుసగుసలతో మనల్ని బజారు పాలుజేస్తారు. నీ వెంతగానో ఆశించిన

జారి యిలా అటుగుంటె పోవడం వల్ల నీకు మాత్రం మనశ్శాంతి వుంటుందా? అందుకే నాయనా యీ పంతాలూ...పట్టుదలలూ...'

నిజమే!

'గజిబిజిగా పేరుకపోయిన ఆలోచనలతో బుర్ర వేడెక్కి పోయేది. కృష్ణా బ్యారేజీ దగ్గరకుపోయి గంటలతరబడి గడిపేసేవాణ్ణి! మురిపాలతో ముద్దిడుకుంటూ, ముందుకు సాగిపోయే కృష్ణ వంపుల్ని చూస్తుంటే—రమణ గుర్తుకొచ్చేది.

బాధగా యింటికి మరలేవాణ్ణి!

అనుకున్న సంక్రాంతి వచ్చేసింది!

మావగారూ రెళ్ళి మళ్ళీ ఉత్తరం రాశారు. అదే సోది; నన్ను పంపించమని.

వెళ్ళాక ఏం జరగబోతోందో—భవిష్యత్తు ఎలా పరిణమించబోతుందో — అన్న ఆలోచనలతో గుండెల్లో అరణ్యాలు మండిపోతోన్నాయ్! వెళ్ళాక తప్పదు! పరిష్కారం కావాలి! మళ్ళీ మోసంచేస్తే...! అవమానంతో యింకేమన్నా వుందా...!— పళ్ళు బిగుసుకపోయాయి. అలా జరగ కూడనిదే జరిగితే, శాశ్వతంగా స్వస్తి చెప్పెయ్యాలి! విడాకులు!

మనసు స్థిరాత్వాన్ని కోల్పోయింది. గజిబిజిగా ఆలోచించేస్తోంది. మనోధైర్యం నన్నగిలుతున్న తరుణంలో—నాన్నగారి కడసారి హెచ్చరికతో మా యిద్దరి అభిప్రాయాలూ ఒకటయ్యాయి. ఏనుగు బలమొచ్చేసింది నాకు.

విగ్గరగా కూసిన ఇంజను కూతకు—అంతవరకూ గతంలోకి పయనిస్తోన్న నేను—ఒక్కసారి త్రుళ్ళి పడి యీలోకంలో కొచ్చి పడ్డాను. రైలుసాగిపోతూనే వుంది.

* *

పండగపూటా, యిటు కన్నవారింటికీ, అటు అత్తవారింటికీ 'చెందకుండా' యిలా ఏకాకిగా రైల్లో ప్రయాణం చేస్తున్నాను... నాలుగు గంటల లేటుతో బోరెత్తిపోయింది రైలు ప్రయాణం! ఉస్సురు మంటూనే దిగాను. స్టేషనుకు మావగారొచ్చేరు. చూచీ చూడనట్టు ముఖం తిప్పుకున్నాను. రిక్షా ఎక్కాం. ఆ పల్లెటూరులో రోడ్లంటూ, సందులంటూ రిక్షా వెళ్ళడమే మహా యాతనైపోయింది. వీధి దీపాలు వెలిగేయి, మినుగు మినుగులాడ్తూ. నిర్మానుష్యంగా వెల వెల బోతోంది—రహదారి! ఆకసంలో చిన్న చిన్న నక్షత్రాలు అప్పుడే పొడసూపుతోన్నాయ్! మధ్య మధ్య మావగారేదో అడుగుతూంటే—ఏదీ వినబట్టాక, చెప్పే చెప్పనట్టూ జవాబులు చెప్తూ, ముభావంగా వుంటూ వచ్చేను.

దాదాపు గంటన్నర తర్వాత—రిక్షా యింటిముందాగింది. బాగా చీకటిపడింది. అయ్యా, పైన చంద్రుని కాంతిలో అన్నీ స్పష్టంగా అవుపిస్తోన్నాయ్! మున్సిపాలిటీ వీధిలైట్లు మాత్రం ముదూరావ వెలుగుతున్నాయ్!

మావగారిని అనుసరిస్తూ గడపలో అడుగుపెట్టేను. చుట్టూ పరికించి చూశాను. కమ్మరిల్లు. ఎలక్ట్రిసిటీ లేదు. గోడలకు తగిలించివున్న కిరసనాయిలు బుడ్డి దీపాలుమాత్రం చీకటితో పోరాడుతున్నాయ్! వాతావరణం గంభీరంగా వుంది.

'పాడుమేళం' ఎలక్ట్రిసిటీ కూడా లేదు. బాధతో కసిగా మూలిగింది—మనసు' ఆవాళ—మొదటిసారిగా పెళ్ళిచూపుల కొచ్చినపుడు—యివన్నీ చూడాలనిగానీ, పట్టించుకోవాలనిగానీ గుర్తుంటేగా...పల్లెటూరి వాతావరణం హాయిగా ఉంటుందనుకున్నాను! అందులోనూ రమణను చూశాక—అదో రకమైన మైకంలో పడిపోయాను.

గడపలో అడుగు, లోపల పెట్టానో లేదో—లోపలినుంచి ఒకటే దగ్గులూ, మూల్గులూ ఘోరంగా వినవస్తోన్నాయ్! అలాగే నిలబడిపోయాను.

'పదబాబూ! నీ అత్తగారికి ఆరోగ్యం బావోలేదు! అందులోనూ, నెలరోజుల్నుంచీ మరీ ఎక్కువైంది!'

'రోగిష్టి యిల్లు!' — అనుకుంటూనే లోని గదిలోనికి అడుగుపెట్టేను.

'అమ్మా! బావే! బావొచ్చాడు!' అంటూ పదేళ్ళ మరదలు నా ముందునుంచి చెంగున ఎగురుకుంటూ, గబగబా వాళ్ళమ్మ వుంటున్న గదికేసి పరుగెత్తింది.

బట్టలుమార్చుకొని, నూతిదగ్గర తోడి పెట్టిన వేన్నీళ్ళ స్నానం చేస్తోంటే—టవల్, పంచి, అందించడానికి రమణ వొచ్చింది. చూచీ చూడనట్టే తేరపార జూచాను. పైనుంచి విరజిమ్ముతోన్న వెన్నెల కాంతిలో అప్సరసలా వెలిగిపోతోంది—రమణ! ఆమెలో అంతటి సహజసౌందర్యముందని అదివరకు నేనెన్నడూ ఊహించలేదు. వొళ్ళురుద్దుకుంటూ, మరోకసారి చూశాను. 'అబ్బా! నా రమణ యింత అందమైందా!' మనసు పరవశించి, ప్రఫుల్లమైనట్టయింది. 'రమణా!' ఆప్యాయంగా—అనురాగంగా పిలువబోయాను.

'జాగ్రత్త! వరదా!' కళ్ళముందు నాన్నగారి ఉగ్రస్వరూపం. ఒక్కసారి తుళుక్కుమంది. చటన ముఖం తిప్పేసుకున్నాను. అందిస్తోన్న టవల్ని లాక్కొని గబగబా గదిలో కొచ్చేశాను. రమణ లావణ్యరూపం మాత్రం నా కళ్ళల్లో సజీవంగా అలాగే ప్రతిష్టించుకపోయింది.

విస్తరిముందు కూచున్నాను!

'పండగకో మూడురోజులు ముందుగానే వస్తావని—నేమూ, నీ అత్తయ్యా ఎంతో సంబరపడ్డాం బాబూ! నీ ఉత్తరం రాసింది అగాయితు, లోజా స్టేషనుక్కీ, యింటికీ తిరగడంతోనే సరిపోయింది నా పని! ఆఁ! అవన్నీ యిప్పుడెందుకులే నాయనా! ఏలాగో వచ్చావు. అదే పదివేలు! భోంచేయి నాయనా!' అంటూ 'వంటలో మా రమణది, అందరూ అమృత హస్తమంటుంటారు బాబూ...!' మావగారు చెప్పుకుపోతోన్నారు.

త్రుళ్ళిపడ్డాను. ఆకలివేత పెట్టినా పదార్థాలన్నీ గబగబా భోంచేసేస్తోన్నానన్న సంగతి అప్పటికిగానీ గుర్తుకురాలేదు. నెమ్మదిగా, కడుపులో కరకరలాడుతోన్నా — యిష్టం యిష్టంగా తింటున్నట్టు వుండిపోయాను.

'అదేమిటి నాయనా! అలా ఆలోచిస్తూ వుండిపోయావు. ఇవన్నీ నీ కోసం చేసినవే! భోంచేయి బాబూ!'

'ఆకలిగా లేదు!'— పైకి లేచిపోయాను, అలకగా!

'బావా! అమ్మ పిలుస్తోంది! రండి' అంటూ పదమూడేళ్ళ మరో మరదలు గబగబా వచ్చి చెప్పింది:

'వంట్లో బావోలేదని చెప్పు!' అనబోయి, 'ఏమో! రేడియో, ఫాన్, సైకిల్—కట్నం విషయాలు చెప్పడానికి గాబోలు' అనుకొని, 'పద' అంటూ ఆ అమ్మాయిని అనుసరించాను.

జీవం లేని శవంలా మంచం మీద పడుకొని, ఊపిరాడనివ్వని దగ్గుతో యమయాతన పడిపోతోంది—అత్తయ్య. రమణ, మందుపట్టడం పూర్తిచేసే వరకూ గుమ్మం దగ్గరే నిలబడిపోయాను.

'వచ్చావా బాబూ! రా కూర్చో నాయనా!' మందు త్రాగాగ, సేదతీర్చుకొని అంది

(54వ పేజీ చూడండి)

అత్తయ్య నన్నుచూసి.

'ఎక్కడ కూర్చోను!'— మనసులో తట పటాయిస్తూండగనే — గోడకు జేరాడవేసి వున్న చాపను పరిచింది రమణ!

'గ్రేట్ ఇన్సల్టు!' — అవమానంతో కుంచించుక పోతూనే చేసేదిలేక తక్కువ కూలబడిపోయాను చాపమీద!

కుశల ప్రశ్నలయ్యాయి!

'బాబూ! యింటికి పెద్దల్లుడివి. నువ్వొస్తావని, మూడురోజుల్నుంచి గంపె డాశతో ఎదురుచూస్తున్నాము. ఇవాళ పెద్ద పండగ. ఏంతకీ నువ్వు రాకపోవడంతో యింట్లో ఎవరమూ భోంచేయలేదంటే నమ్మి. పెద్దదాన్ని. చేతులుపట్టుకుంటు న్నాను. మా వల్ల ఏదైనా పొరపాటు జరి గితే మన్నించు నాయనా...'

అత్తగారి దైన్యస్థితికి ఒక వేపు హృదయం ద్రవీభూతమవుతోన్నా—అమ్మ నాన్నల హెచ్చరికలు నన్ను అనుక్షణం కర్త వ్యాన్ని గుర్తుతెస్తూ, వెన్నంటుతోన్నాయ్! నిర్లిప్తంగా వుండిపోయాను.

'రమణ అమాయకురాలు. దానికేమీ తెలీదు బాబూ! నిన్ను తలచుకొనని రోజంటూలేదు. ఎప్పుడొచ్చి తనను తీసుకు వెళ్తావా అని ... రోజూ ...' అత్తయ్య ఏంటేంటో చెప్పకపోతుందే తప్ప— ఎంతకీ కట్నం విషయంగానీ, రేడియో, ఫాన్, సైకిల్ విషయంగానీ ఎత్తకపోవడంతో ఒక వేపు చిరాకెత్తిపోతోంది నాకు! అందు లోనూ ప్రయాణపు బడలికవల్ల నిద్ర ముంచుకొచ్చేస్తోంది. 'అన్నీ సిద్ధంగా వున్నాయి' అని ఒక్క మాటంటే నాహృ దయం ఎంత తేలిక పడును! ఎంతకీ ఆ మాటరాదే! కొంపదీసి అమ్మన్నట్టు యిదంతా మొసలి కన్నీరుకాదుగదా! ఆలో చిస్తూ గుడ్డిగా వెలుగుతోన్న బుడ్డిదీపం కేసి చూస్తూ వుండిపోయాను.

'ఏం బాబూ! అలా వున్నావు. వంట్లో బావో లేదా!' ఆశ్చర్యంగా నాకేసి చూస్తూ అడిగింది అత్తయ్య.

'అవును!' ముక్తసరిగా జవాబిచ్చి టప్పున పైకిలేచాను.

'పొద్దుట వకాట్లాడుకుందాం! రా నాయనా! పడుకుందువుగాని! దూరప్రయా ణం! బాగా అలసిపోయుంటావురా!'— మావగారొచ్చి మరోగదిలోకి తీసుక వెళ్ళారు!

చిన్న నులక మంచం. సాధారణమైన



## సంకల్ప వికల్పాలు

(15 వ పేజీ తరువాయి)

దుప్పటి దానిమీద దిండువేసుంది. వెల్ల కిలా పడుకున్నాను. నిద్రపడితేగా. సిగ రెట్ ముట్టించాను. శరీరానికి నలక గరగరా హత్తుకపోతోంది. ఇక నిద్రెలాపడుతుంది? కళ్ళు మండుకపోతో న్నాయ్!

కూర్చొని, యింటిచూరులకేసి చూస్తూ ఆలోచిస్తూంటే నా స్థితికి నాకే జాలే సింది!

అందమైన సుమ సౌరభాల్ని వెదజల్లే గదిలో—అత్తమామలు పెట్టే హంస తూలికా పాన్పుమీద—హాయిగా మేను వాల్చాలనీ—అమృత తుల్యమైన భోజన పానీయాలు సేవిస్తూ. వెలల తరబడి అక్కడే (అత్తవారింట్లోనే!) ఆనం దంగా గడిపెయ్యాలనీ, ఉడుకులం పెంటు సువాసనల గుబాళింపులో—శ్రీమతి కౌగిట్లో కరిగిపోవాలనీ—పెళ్లవక ముందు —ఏవేవో కలలుగన్నాను. నా కలలకూ— కళ్ళముందు కన్పిస్తోన్న, జరుగుతోన్న దానికీ పోల్చి చూసుకుంటే—అమాంతంగా ఒక్కసారి దుఃఖం పొంగుకొచ్చింది.

నా మానసిక సంక్షోభం తీరేదెలా?

అడుగుల సవ్వడైతే, సిగరెట్ ఆర్పి దృష్టిని మరల్చాను.

రమణ!

'పాలు తీసుకోండి!' అంది మృదువుగా! తీసుకుంటూ, పరీక్షగా చూశాను. తెలుపు జాకెట్ మీద తెలుపుచీర కట్టుకుంది. చెవులకు రింగులుమాత్రం వున్నాయ్! గదిలో వెలుగుతోన్న కిరసనాయిలు దీపపు కాంతి వెలుగులో—మేలిమి బంగారంవంటి ఆమె సహజ సౌందర్యం మరింత ద్విగుణీ కృతమై—దేవతామూర్తిలా అగుపిస్తోంది. తలలో తురుముకున్న మల్లెలు సుమ సౌర భాల్ని వెదజల్లుతూ, మత్తును గొల్పు తున్నాయ్!

గబగబా పాలుత్రాగడం పూర్తిచేసి, 'రమణా' అంటూ చప్పున పైకిలేచాను.

'నన్ను అన్యాయం చేయకండి!' అంటూ, అమాంతంగా నా పాదాలమీద పడిపోయింది —రమణ. ఎత్తి, హృదయానికి మత్తుగా హత్తుకున్నాను.

వళ్ళు పులకరించింది.

అతిరంగారంగా వింత హాయి వుంది—

కొన్ని క్షణాలవరకూ లోకం కనిపించ లేదు నాకు.

'వాళ్ళదంతా నాటకం! నిన్ను వశపర్చు కోడానికి ఎన్నో ఎత్తులు వేస్తారు. కళ్ళ బొల్లి కన్నీళ్ళు కారుస్తారు. ఒంటరిగా వున్నప్పుడు నీ భార్యని పంపుతారు. జాగ్రత్త! ఆ మాయలో పడ్డావా! మిగిలేది బూరుసే! అన్ని వస్తువులూ కళ్ళబడిన వరకూ కాస్త నిబ్బరం వహించు నాయనా...'— ప్రయాణానికి ముందు హెచ్చరించిన అమ్మ కంఠం వెన్నుమీద ఛళ్ళున చరిచి లేపినట్టయింది.

అదరిపడ్డాను.

అంతా నాటకమా!

మనసాలోచించేస్తోంది. కాకపోతే, వచ్చి ఎంతసేపయింది. కట్నం విషయంగానీ, రేడియో, ఫాన్, సైకిల్ విషయంగానీ ఎవరన్నా ప్రస్తావించడం జరిగిందా!...దగా!

అమాంతంగా సందిట్లోని రమణను దూరంగానెట్టాను. కోపం కట్టలుత్రెంచు కొచ్చింది. 'మీరు నన్ను యింకా మోస గించాలనుకుంటున్నారా! జాగ్రత్త! వాగ్దానం చేసినవి యివ్వకుండా ఇంకా నాటకమాడ దలిచారా! వెళ్ళు!—'నాకు తెలీకుండానే గబ గబా అనేసి మంచంమీద కూలబడి పోయాను.

మనసులో సుడిగుండాలు ఉవ్వెత్తున లేస్తోన్నాయ్! ఎంతపొరపాటు జరిగింది? ఎంత క్రూరంగా ప్రవర్తించాను? ఇక రమణకునా ముఖమెలా చూపించను? ఆలోచ నలో బుర్రవేడెక్కిపోయింది. అలాగే నిద్రా దేవి వడిలోకి జారుకపోయాను.

* * *

అమాంతంగా మెలకువ వచ్చింది. త్రుళ్లి పడి లేచాను. చుట్టూ పరికించి చూచాను. అంతా చీకటి! గదిలోని కిరసనాయిలు దీపం ఎప్పుడో ఆరిపోయింది. 'జుయ్' మంటూ ఈదరగాలి వీస్తోంది. బహుశా అర్ధరాత్రి దాటుంటుందేమో! ఇంతకి తనకు ఎందుకు మెలకువ వచ్చినట్టు? —ఆలోచిస్తూండగానే పక్కగదిలోంచి సన్నని ఏడుపులు — మధ్య మధ్య హృదయవిదారకమైన దీనవాక్యాలు వినవస్తోన్నాయ్! చెవులు రిక్కించాను. అది మావగారిగొంతు. 'ఊరుకోతల్లీ! మన కష్టాలిలావుంటే మళ్లీ నువ్వింతటి ఘాతు కానికి పూనుకోవటం బావుందా అమ్మా!

[illegible]

[illegible] పెద్దదానివి, అన్నీ తెలిసినదానివి, కష్టాల్ని తట్టుకోలేక నూతిలోపడి ప్రాణాల్ని తీసుకొని, మమ్మల్ని అన్యాయం చెయ్యాలనుకున్నావా అమ్మా...'

గుండెల్లో బాంబు ప్రేలినట్టయింది! ఏమిటి రమణ ఆత్మహత్యకు పాల్పడిందా! చటన పైకిలేచాను.

'ఆయనగారికి నేనవసరం లేదు నాన్నా! భార్యకంటె వారికి భరణాలే ముఖ్యం. ఏం చేయమనాన్నా! మీరు పడేకష్టాలు చూడలేక......'

'అందుకా తల్లీ ఆత్మహత్య చేసుకోవాలనుకున్నావ్? పిచ్చిదానా! ఆడపిల్లలు గన్న తలిదండ్రులకు — యీ కష్టాలూ, యీ కన్నీళ్లూ తప్పవమ్మా తప్పవు!... మంచి సంబంధం దొరికిందిగదా అని ఎంతో ఉబలాట పడ్డాను. కానీ, భగవంతుడు మనకెందుకో—అన్యాయం చేశాడమ్మా! నీ పెళ్లి కోసం మన షాహుకారుగారి దగ్గర మూడు వేల రూపాయలు కూడబెట్టాను. మన దురదృష్టం కొద్దీ, పెళ్లికి వారం రోజులు ముందు, షాహుకారుగారు లారీ ప్రమాదంలో చనిపోయారు. నోటూ, పత్రం లేని కారణం చేత—షాహుకారుగారబ్బాయి తనకా విషయం తెలీదన్నాడు. ఏం చేయను? అందుకే తల్లీ... పెళ్లిలో అల్లుడిగారి ముచ్చట్లు తీర్చలేక పోయాను. లేకపోతే, అల్లుడిగార్ని యిన్నిసార్లు అడగనిస్తావా అమ్మా...!'

బుర్ర వేయి చెక్కలవుతున్నట్లయింది. మనసులో ఏదో ఆరాటం ప్రారంభమైంది!

గుమ్మం దగ్గరకొచ్చాను.

'మీ అమ్మ పరిస్థితి చూడమ్మా! ఆ లస్తమా జబ్బుకు ఒక అరడజను ఇంజక్షన్లూ, మంచి టానిక్కులు వాడితే గుణమిస్తుందని డాక్టరుగారు శతవిధాలు చెప్పారు వింటేగా! తన జబ్బు నయంకోసం ఆ వున్న వంద రూపాయలూ ఖర్చుపెట్టేసే బదులు—పండగకొచ్చిన అల్లుడికి అరతులం ఉంగరం చేయించిపెట్టమని మంకుపట్టు పట్టుక్కూచుంది......'

—భగవాన్! తల తిరిపోతోంది నాకు. అల్లుడికోసం యింత త్యాగమా! గుండెల్లో గునపాలు దొర్చేస్తున్నాయ్!

'ఇక మీకేం భయంలేదు! అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశాను. అల్లుడిగారీసారి ఆనందంగా అమ్మాయిని తీసుకొని వెళ్తాడు. సంతోషంగా నా రమణ కాపురం చేస్తుంది...'

'ఏమిటండీ మీరంటున్నది... ఆ వున్న ఏకరాన్నర పొలమూ అమ్మేస్తారా...!'

'లేదే! అదేదీకాదు. సమయ మొచ్చింది గనుక చెప్తున్నాను. మన కష్టాలు నేటితో పూర్తిగా గట్టెక్కాయి. రమణతోపాటు, నా మిగతా అయిదుగురు కూతుళ్లకీ పెళ్లిళ్లు జరుగుతాయి. అందరిలాగే నా కూతుళ్లూ సంతోషంగా కాపురాలు చేస్తారు. వినండి...! పదివేల రూపాయలకు మూడు నెలల క్రితం ఇన్స్యూర్ చేయించుకున్నాను. ఈవాళే మూడో ప్రీమియం కూడా కట్టేశాను...పోతే రేపు......'

ఒక్కసారి ఏడుపులు గొల్లుమన్నాయి!

నా నెత్తిమీద పిడుగుపడింది! గుండెల్లో అగ్నిపర్వతాలు బ్రద్దలై పోతున్నాయ్!

'...అంటే పదివేల రూపాయలకోసం మావగారు ప్రాణాలు పోగొట్టుకుంటారన్న మాట...!'

ఆలోచించ లేకపోయాను.

నా కళ్ల ముందున్న మంచుతెరలు ఒక్కపున తొలగిపోయాయి. హృదయం 'పట్కారు'తో పిండేసి నట్టయింది. కూతుళ్ల పెళ్లిళ్లకోసం—అల్లుళ్ల కట్నాల కోసం—ఆడపిల్లల తలిదండ్రులు యింతటి బాధాకరమైన, నికృష్ట జీవితాన్ని గడుపుతున్నారన్న విషయం అప్పటిగ్గానీ నాకు తెలిసి రాలేదు!

'మావగారూ !' — పొంగు కొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ అప్రాంతంగా రెండడుగులు ముందుకు వేశాను.

ఎదురుగా— కటిక నేలమీద—చలిలో— కప్పుకోడానికీకూడా సరైన బట్టలులేక నా అయిదుగురు మరదళ్లు, నిద్రాదేవివడిలో లీనమైవున్నారు. పైన ప్రసరిస్తున్నవెన్నెల కాంతిలో ఆ హృదయవిదారక దృశ్యాన్నొట్టే చూడలేకపోయాను. నాకు తెలీకుండానే కన్నీళ్లు రాలిపోతోన్నాయ్! పరుగెత్తాను.

హఠాత్తుగా నేను—ఆ సమయంలో— వాళ్లముందుకొచ్చి నిలబడేసరికి అంతా నిర్ఘాంతపోయారు. రమణ చాపమీద పడి వెక్కి వెక్కి ఏడుస్తోంది. ప్రక్కన మావగారు రెండుకాళ్లనందునా తలవుంచి తనలో తనే వ్యధపడుతూ వుండడం గమనించాను. అస్థిపంజరంలా తయారైన అత్తగారు, శోకమూర్తిలా రోదిస్తూంటే నాకు మతిపోయినట్టయింది.

'నేనంతా విన్నాను' మెల్లగా అన్నాను.

'ఆఁ!'

'అవును !'

'మా దౌర్భాగ్యపు కథ అంతా విన్నావా బాబూ! అయినా అదంతా పట్టించుకోకు నాయనా! నీ ముచ్చట్లన్నీ పూర్తిచేసే అమ్మాయిని పంపిస్తాను. అనవసరంగా నిద్రాభంగం కలిగించాను. రా నాయనా! పడుకుందువుగాని...' పైకి లేచారు మావగారు...

ఎంత గుండెనిబ్బరం! రమణ వెక్కి వెక్కి ఏడుస్తోంది! దగ్గరకువెళ్లి, రమణను రెండు చేతులతోనూ దగ్గరకు తీసుకున్నాను.

అత్తమావల ఆశ్చర్యానికి అంతులేదు.

'ఈ పరిస్థితులకు, కష్టాలకు మీరు బాధ్యులుకారు. ఇప్పటివరకు విశాల దృక్పథంతో ఆలోచించలేని అజ్ఞానినయ్యాను. ఇకపై మీ బాధల్లోనూ, కష్టాల్లోనూ నేనూ పాలుపంచుకుంటాను......నన్నునమ్మండి.'

ఒక్కసారి అందరి ముఖాలు విప్పారాయి.

'నిజంగానా! ఇది నా అదృష్టం బాబూ!' అన్నారు మావగారు — నా రెండు చేతులూ పట్టుకొని సంతోషంతో. ఆయన మాటలు తడబడుతున్నాయ్.

'కాదు — నా కర్తవ్యం!' అన్నాను తేలికపడ్డ మనస్సుతో—దృఢంగా !

